www.dainamicnews.com

శుభోదయ

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com



విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.

డైనమిక్

CELL : 96523 03089



తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | మంగళవారం 8 సెప్టెంబర్ 2026 | వెల : 4/-




# రణరంగం

**అసెంబ్లీ వద్ద తోపులాట..తీవ్ర ఉద్రిక్తత**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య వాగ్వాదం**

**అక్కడే బైఠాయించి బీఆర్ఎస్ నిరసన..నినాదాలు**

**తోపులాటలో కిందపడిన నేతలు.. జగదీశ్‌రెడ్డికి అస్వస్థత**

**మహిళా నేతల ఆవేదన.. విలపించిన సునీతా లక్ష్మారెడ్డి**

**హరీశ్, కేటీఆర్ సహా నేతల అరెస్టు.. తెలంగాణ భవన్‌కు తరలింపు**

**బీఏసీ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన హరీశ్‌రావు**



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డు కోవడం తోపులాటకు దారితీసింది. నేతలు కింద పడిపోవడం, అస్వస్థతకు గురికావడం, నిరసనలు, నినాదాలు, అదుపులోకి తీసుకోవడం వంటి ఘటనలకు దారి తీసింది. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ మండిపడింది. సభలో అడుగు పెట్టక ముందే తమను అడ్డుకుని, తమ పార్టీ సభ్యులపై పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడిందని ఆరోపించింది. పోలీసులు తమపై అనుచితంగా ప్రవర్తించారని, మహిళా ఎమ్మెల్యేల గొంతు పిసికారని, చీరలు లాగారనే ఆరోపణలతో వివాదం మరింత ముదిరింది. ఇది శాసనసభా? కౌరవసభా? అని బీఆర్ఎస్ నిలదీసింది. మరోవైపు పోలీసులతో జరిగిన వాగ్వాదం సందర్భంగా శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అధికార పక్షం మండిపడింది. సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఈ మేరకు ప్రకటన చేశారు. సదరు సభ్యుడితో రాజీనామా చేయించి, ప్రతిపక్ష నేత బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యులు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే తమపై జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని, హోంమంత్రిగానూ వ్యవహరిస్తున్న ఆయనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశాన్ని ఆ పార్టీ బహిష్కరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళు_న్న క్రమంలో చోటుచేసుకున్న ఘటనలు అధికార కాంగ్రెస్, విపక్ష

- మిగతా3లో

## ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దు


- నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- ఎమ్మెల్యేల విధులకు ఆటంకం కలిగించవద్దన్న హైకోర్టు
- అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై నివేదిక ఇవ్వాలని హోంశాఖకు నోటీసులు




హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని హైకోర్టు పోలీసును ఆదేశించింది. అసెంబ్లీ నిబంధనలను ఎమ్మెల్యేలు ఉల్లంఘిస్తున్నట్లు స్పీకర్ భావిస్తే, సభాపతిగా ఆయన తగిన చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టు పేర్కొంది. అసెంబ్లీలోకి వెళ్లే సమయంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేతో పాటు ఇతర ఎమ్మెల్యేలతో అనుచితంగా ప్రవర్తించిన పోలీసులెవరో గుర్తించి వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని హైకోర్టు ఆదేశించింది. హోంశాఖ జీపీకి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 21వ తేదీకి వాయిదా వేసింది.

- మిగతా3లో



కీలక ప్రతిపాదనలకు

## రక్షణ శాఖ పచ్చజెండా

- రూ.1.10 లక్షల కోట్లతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లు
- రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర
- ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లు
- అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం

## చర్చకు మేం సిద్ధం

- అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలి
- ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదన్న ముఖ్యమంత్రి
- ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని ఆవేదన
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



హైదరాబాద్

స్వతంత్ర భారతంలో సభాపతికి ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్? ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించే అంశంపై సభలో చర్చ జరిగింది. తాను అన్ని సభలను చూశానని, కానీ ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలని సీఎం డిమాండ్ చేశారు. వాయిదా అనంతరం శాసనసభ ప్రారంభమైన తరువాత స్పీకర్‌కు

- మిగతా3లో

## తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

- ఎస్ఐఆర్‌ను ఆయుధంగా చేసుకుని బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ నోరెత్తడం లేదని వ్యాఖ్య
- సీపీఎం నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణసభలో సీఎం



ప్రైవేటు రంగానికి

## ప్రోత్సాహం


- ఇస్రో ఒక్కటే అది చేయలేదు
- కచ్చితంగా ప్రైవేటు భాగస్వామ్యం అవసరం
- భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించడంలో పరిశ్రమల పాత్ర పెరగాలి
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ కీలక వ్యాఖ్యలు

## ప్రభుత్వం 'అంకెల గారడీ'తో బిజీగా ఉంది

- ద్రవ్యోల్బణం పండుగల ఆనందాన్ని దెబ్బతీస్తోంది : కాంగ్రెస్
- మోదీ ప్రభుత్వం ప్రతి వారం ద్రవ్యోల్బణంతో ప్రజల జేబులు కొడుతోందని జైరాం రమేశ్ ఫైర్



## ఎస్ఐఆర్ గడువు పొడిగింపు



- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ
- రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపునకు ఈసీ నిర్ణయం
- క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7 వరకు పొడిగింపు
- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ

హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తితో గడువు పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంటుంది. నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఉపసమనంగా భావించాలి. మొదటి నుంచి గందరగోళంగానే : తెలంగాణలో ఓటర్ల జాబితా


- మిగతా3లో

# కీలక ప్రతిపాదనలకు రక్షణ శాఖ పచ్చజెండా

దేశ త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏకంగా 1.10 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ పలు కీలక ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆమోదం పొందిన ప్రతిపాదనల్లో 98 శాతం దేశీయ రక్షణ రంగ సంస్థల నుంచే కొనుగోళ్లు చేయనున్నట్లు స్పష్టం చేసింది.

**రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర**

సాయుధ దళాల ఆధునీకరణే లక్ష్యంగా ఈ ఏడాదిని 'సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించిన రక్షణశాఖ త్రివిధ దళాల బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎలాంటి పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా సైన్యానికి అవసరమైన ఆయుధ పరికరాల సేకరణకు పచ్చజెండా ఊపింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఏకంగా రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదముద్ర వేసింది.
డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో భారత సైన్యానికి అవసరమైన కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ రెక్కీ వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాలు



కలుషితమైన ప్రాంతాలను గుర్తించి, పర్యవేక్షించడంతో పాటు మార్కింగ్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అత్యంత క్లిష్టమైన సరిహద్దు భూభాగాల్లో దళాల వేగవంతమైన కదలికలు, లాజిస్టిక్స్, ఆపరేషనల్ సపోర్ట్ కోసం హై మొబిలిటీ వెహికల్స్ కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రువులకు ముకుతాడు వేసేలా సవాలుతో కూడిన ప్రాంతాల్లో అత్యంత వేగంగా, సమర్థవంతంగా మందుపాతరలను అమర్చేందుకు సెల్ఫ్-ప్రొపెల్డ్ మెకానికల్ మైన్ లేయర్స్ కొనుగోలుకు సైతం ఆమోదముద్ర వేసింది. యుద్ధ సమయాల్లో క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాల్లో అత్యంత సంక్లిష్టమైన మిషన్లలో కీలకంగా వ్యవహరించే అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు, ట్రాల్ ట్యాంకులు, సర్వత్ర బ్రిడ్జ్ సిస్టమ్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది.
**ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ**

**అత్యాధునిక ఆరుద్ర రాడార్లు**

భారత నావికాదళం కోసం 'ఆరుద్ర' రాడార్లతో పాటు మెరైన్ గ్యాస్ టర్బైన్ల రూపకల్పన, అభివృద్ధి, కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. వివిధ నావల్ ఎయిర్ స్టేషన్లలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లను ప్రవేశపెట్టనున్నారు. యుద్ధనౌకలకు ఇంధన సిస్టమ్‌గా పనిచేసే మెరైన్ గ్యాస్ టర్బైన్ల కొనుగోలుతో ఇంజిన్ల విషయంలో విదేశీ సంస్థలపైన ఆధారపడటం తగ్గుతుందని రక్షణ శాఖ స్పష్టం చేసింది.

**98 శాతం దేశీయ పరిశ్రమల నుంచే సేకరణ**

భారత వాయుసేనకు చెందిన ఫైటర్ జెట్లు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల యుద్ధ సామర్థ్యాన్ని పెంచే పలు ప్రతిపాదనలకు సైతం డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రుదేశాల నిఘా రాడార్లను సమర్థంగా అడ్డుకునే గ్రౌండ్-బేస్డ్ మల్టీ-పర్పస్ జామర్ల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. రక్షణ వ్యవస్థల భద్రతను డిజిటలైజ్ చేస్తూ 'డిఫెన్స్ ఫోర్సెస్ సెక్యూర్ యాక్సెస్ కార్డ్' వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు డీఏసీ అంగీకారం తెలిపింది. దీని ద్వారా దళాల్లో ఇప్పటివరకు ఉన్న పాత పేపర్ గుర్తింపు కార్డులు, పాస్‌లు, పర్మిట్ల స్థానంలో పరస్పరం పనిచేసే అత్యాధునిక స్మార్ట్ కార్డులను అమలు చేయనున్నారు. ఈ కొనుగోలులో 98 శాతం దేశీయ పరిశ్రమల నుంచే సేకరించనున్నట్లు రక్షణ శాఖ స్పష్టం చేసింది. తద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత ఊతమిస్తుందని వెల్లడించింది.

# ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం

భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించేందుకు మన దేశీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థల భాగస్వామ్యం మరింత పెరగాలని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పిలుపునిచ్చారు. ఉపగ్రహాలకు, ప్రయోగాలకు పెరుగుతున్న డిమాండ్‌ను కేవలం ఇస్రో ఒక్కటే తీర్చలేదు అని ఆయన నొక్కి చెప్పారు. నేడు ప్రైవేటు రంగ భాగస్వామ్యం, సాంకేతిక పురోగతి, ప్రతిష్ఠాత్మక మిషన్లు, అంతర్జాతీయ సహకారంతో కూడిన కొత్త దశలోకి భారత అంతరిక్ష కార్యక్రమం అడుగుపెడుతోందని వి.నారాయణన్ పేర్కొన్నారు. బెంగళూరు స్పేస్ ఎక్స్‌పో 2026 (9వ ఎడిషన్)లో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
"ప్రస్తుతం అంతరిక్షంలో మనకు సంబంధించిన అసెట్స్? (ఉపగ్రహాలు) 56 మాత్రమే ఉన్నాయి. కానీ మన అవసరాలు తీర్చేందుకు ఇంకా చాలా ఉపగ్రహాలు కావాల్సి ఉంది. రానున్న 6-7 ఏళ్లలో కనీసం 200 నుంచి 300 ఉపగ్రహాలను తయారు చేసి ప్రయోగించాల్సి ఉంది. ఈ పనిని కేవలం ఇస్రో మాత్రమే చేయలేదు."
ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సంస్కరణలను తీసుకువచ్చిందని ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రైవేటు అంతరిక్ష కార్యకలాపాలకు అనుమతులు ఇవ్వడానికి ఇన్?-స్పేస్? (×చీ-ూూజవ) సంస్థ పనిచేస్తోందన్నారు. అలాగే వాణిజ్య పురోగతికి మద్దతు ఇవ్వడంలో 'న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్? ' (ఎన్?ఎస్?ఐఎల్?) కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. భారత అంతరిక్ష రంగానికి దేశీయ పరిశ్రమలు అందిస్తున్న సహకారాన్ని నారాయణన్? కొనియాడారు. ఒక రాకెట్ ప్రయోగానికి అయ్యే బడ్జెట్లో దాదాపు 80 శాతం నిధులు భారతీయ పరిశ్రమలకే వెళ్తాయని ఆయన గుర్తు చేశారు. "పీఎస్?ఎల్?వీ, జీఎస్?ఎల్?వీ, ఎల్?వీఎం3 లాంటివాటి




తయారీకి అయ్యే బడ్జెట్లో 80 శాతం భారతీయ పరిశ్రమలకే వెళ్తుందని మీరు అర్థం చేసుకోవాలి. భారత అంతరిక్ష కార్యక్రమం సాధిస్తున్న విజయం వెనుక మన దేశీయ పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యం ఉందని మీరు గుర్తించాలి" అని ఆయన అన్నారు.

**ఎక్కువ ప్రయోగాలు చేయాల్సిందే!**

ప్రస్తుతం మన దేశంలో అంతరిక్ష రంగానికి సంబంధించి దాదాపు 450 స్టార్టప్? కంపెనీలు పనిచేస్తున్నాయని వి.నారాయణన్? పేర్కొన్నారు. ప్రస్తుతం దేశీయ స్టార్టప్ వ్యవస్థ ఎంతో బలంగా ఎదుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే భారతదేశం తన అంతరిక్ష లక్ష్యాలను చేరుకోవాలంటే, రాకెట్ ప్రయోగాల సంఖ్యను గణనీయంగా పెంచాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 'నేను 1984లో ఇస్రోలో చేరినప్పుడు, మూడేళ్లకు ఒకసారి లేదా రెండేళ్లకు ఒకసారి రాకెట్ ప్రయోగించేవాళ్లం. కానీ ఇప్పుడు నెలకొక ప్రయోగం చేస్తున్నాం. అయితే ఇది సరిపోదు. మనం ఏడాదికి దాదాపు 50 ప్రయోగాలు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి మనమంతా కలిసికట్టుగా పనిచేయాలి' అని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రైవేటు రంగం భేష్?!**

ఇన్-స్పేస్? ఛైర్మన్? పవన్? గోయెంకా భారత్?లో ప్రైవేటు సంస్థలు అంతరిక్ష రంగంలో సాధిస్తున్న వేగవంతమైన పురోగతిని వివరించారు. 2014లో కేవలం ఒకే ఒక స్పేస్ స్టార్టప్? ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 450 దాటిందని ఆయన అన్నారు. ఈ ఒక్క సంవత్సరంలోనే ప్రైవేటు రంగం నుంచి 160 మిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని ఆయన తెలిపారు. ఇస్రో, ప్రైవేటు పరిశ్రమలు, ఇన్?-స్పేస్? మధ్య పెరుగుతున్న భాగస్వామ్యానికి 'స్కైరూట్? ఏరోస్పేస్?' ఒక మంచి ఉదాహరణ అని గోయెంకా పేర్కొన్నారు. ఈ సంస్థ భారతదేశపు మొదటి ప్రైవేటను రాకెట్?ను అభివృద్ధి చేసి, కక్ష్యలోకి ఉపగ్రహాన్ని పంపే సామర్థ్యాన్ని సాధించిందని ఆయన గుర్తు చేశారు.
"ఈ భాగస్వామ్యమే భారతదేశానికి ఉన్న అసలైన బలం. 6 దశాబ్దాల ఇస్రో అనుభవం, నేడు ప్రైవేట్ రంగంతో చేతులు కలిపింది. ఇస్రో, ప్రైవేట్ సంస్థలు కలిసికట్టుగా ఎదుగుతున్నాయి. ఇస్రో, ఇన్?-స్పేస్?, ఎన్?ఎస్?ఐఎల్?, ప్రైవేటు కంపెనీలు, ఎంఎస్?ఎంఈలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులతో కూడిన ఒక పూర్తి స్థాయి అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను భారత్? నిర్మిస్తోంది" అని పవన్? గోయెంకా తెలిపారు. భారత కంపెనీలు తమ సేవల విలువను మరింత పెంచుకుంటూ, ప్రపంచ అవసరాలను తీర్చాలని కోరారు. అలాగే అంతర్జాతీయ కంపెనీలు భారతదేశాన్ని ఒక తయారీ, సాంకేతిక అభివృద్ధి, అంతరిక్ష భాగస్వామ్యాలకు ఒక ప్రధాన కేంద్రంగా చూడాలని ఆయన కోరారు.

# ప్రభుత్వం 'అంకెల గారడీ'తో బిజీగా ఉంది

నిత్యావసరాల ధరల పెరుగుదల వేళ కేంద్రంలోని మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ద్రవ్యోల్బణం 'హై-వోల్టేజ్ షాక్' ఇప్పుడు పండుగల ఆనందాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని విమర్శించింది. ప్రభుత్వం 'అంకెల గారడీ'తో బిజీగా ఉందని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్? వ్యాఖ్యానించారు. పండుగ షాపింగ్ సీజన్ ప్రారంభం కాకముందే పెరుగుతున్న ధరలు గృహ బడ్జెట్లపై భారం మోపాయని పేర్కొన్న ఒక మీడియా నివేదిక స్క్రీన్‌షాట్‌ను ఆయన ఎక్స్‌లో షేర్ చేశారు.
"ద్రవ్యోల్బణం 'హై వోల్టేజ్ షాక్' ఇప్పుడు పండుగల ఆనందాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. మోదీ ప్రభుత్వం ప్రతి వారం ద్రవ్యోల్బణంతో ప్రజల జేబులు కొడుతోంది. కేవలం మూడు వారాల్లోనే ఉల్లిపాయల ధరలు రెట్టింపు అయ్యాయి. చక్కెర ధర 25 శాతం పెరిగింది. కందిపప్పు, మినుములు, ఆవాలు, రిఫైన్?డ్ ఆయిల్ ధరలు కూడా పెరిగాయి. దీపావళికి ముందే బాదం, జీడిపప్పు, పిస్తా, ఎండుద్రాక్ష, వాల్‌నట్‌లు కూడా ఖరీదయ్యాయి. పాలు, చక్కెర ధరలు పెరగడంతో స్వీట్ల ధరలు కూడా నిరంతరం పెరుగుతున్నాయి. నెయ్యి, మసాలాల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే వంటగది, పండుగలు ఖరీదైనవిగా మారాయి. గృహ బడ్జెట్ ఇబ్బందుల్లో పడింది. ప్రజల జేబులపై పడుతున్న ఈ భారం మోదీ ప్రభుత్వానికి కనిపించడం లేదు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయకుండా, ప్రభుత్వం గణాంకాల గారడీతో దాని ప్రభావాన్ని దాచడంలో నిమగ్నమైంది. మోదీ గణాంకాల గారడీ ద్రవ్యోల్బణం ప్రభావాన్ని దాచలేరు. ప్రజలు ప్రతీదీ గమనిస్తున్నారు."
పెరుగుతున్న ధరల రూపంలో దేశానికి "హై వోల్టేజ్ షాక్" ఇస్తోందని కేంద్రంపై కాంగ్రెస్ ఇప్పటికే తీవ్ర విమర్శలు గుప్పించింది. అలాగే "అహంకారపూరిత" మోదీ ప్రభుత్వం "గణాంకాల గారడీ"తో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తోందని పేర్కొంది. ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో నమోదైన 7.8 శాతం జీడీపీ (+ఖూ) వృద్ధి రేటు "ఆర్థిక



పునరుజ్జీవనానికి సంకేతం" కాదని ఆ పార్టీ తెలిపింది.

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వాయిదా జాప్యంపై కాంగ్రెస్ ఫైర్**

మరోవైపు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వాయిదా వేయడంలో జాప్యంపై కాంగ్రెస్ సోమవారం ప్రశ్నించింది. డీలిమిటేషన్ బిల్లులను ఆమోదించడానికే హోం మంత్రి అమిత్ షా సభలను వాయిదా వేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్? ఈ మేరకు ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు. "పార్లమెంటును నిరవధికంగా వాయిదా వేసి నేటికి సరిగ్గా 25 రోజులు అయ్యింది. కానీ దానిని ఇంకా ప్రొరోగ్ చేయలేదు. సాధారణంగా నిరవధిక వాయిదా వేసిన 3-4 రోజుల తర్వాత ప్రొరోగేషన్ జరుగుతుంది. కానీ 2015 వర్షాకాల సమావేశాల్లో ఇది 28 రోజుల వ్యవధి ఉంది. లలిత్ మోదీ అంశంపై ఆందోళనలతో ఆ సమావేశాలు దాదాపు పూర్తిగా రద్దయ్యాయి. కానీ మోదీ ప్రభుత్వం జీఎస్టీ బిల్లులను బలవంతంగా ఆమోదింపజేయాలనే ఆశతో సమావేశాలను కొనసాగించింది. దానికి రాజ్యసభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం, కానీ అది వారికి లేదు. చివరికి, మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలతో మరింత అర్థవంతంగా సంప్రదించి చాలా ఆలస్యంగా బిల్లులను ఆమోదించాల్సి వచ్చింది. డీలిమిటేషన్ బిల్లులను ఆమోదం కోసం హోం మంత్రి ఇప్పటికీ లోక్‌సభలో తనకు ఇష్టమైన మూడింట రెండు వంతుల మెజారిటీ కోసం నానా తంటాలు పడుతుండటంతో 2026 వర్షాకాల సమావేశాలు వెంటిలేటర్‌పై ఉన్నాయి. ఆయన బెదిరింపులు, భయపెట్టే రాజకీయాలు హద్దులు దాటాయన్న వాస్తవాన్ని అంగీకరించడానికి ఇంకెంత కాలం పడుతుంది?" అని జైరాం రమేశ్? అన్నారు.

## మోదీ సభ కోసం తొలిసారి 'బుక్ మైషో'లో రిజిస్ట్రేషన్



భారత ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 8న గుజరాత్‌లోని వడోదరలో పాల్గొననున్న కార్యక్రమానికి ప్రజల నుంచి ముందుగానే విశేష స్పందన వచ్చింది. తొలిసారిగా ప్రధాని కార్యక్రమానికి 'బుక్ మైషో' ద్వారా ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేపట్టారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రారంభమైన గంటలోపే అందుబాటులో ఉన్న సీట్లన్నీ బుక్ అయిపోయాయి. ఆ తర్వాత కూడా భారీ సంఖ్యలో ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నించడంతో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. ఈ సీట్ల బుకింగ్ తీరు మోదీ కార్యక్రమం పట్ల ప్రజలకు ఉన్న అపారమైన ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తోంది. నరేంద్ర మోదీ మంగళవారం వడోదరలో పర్యటించనున్నారు. నగరంలో రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. కొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇంకొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మోదీ ప్రోగ్రామ్ సీట్ల రిజిస్ట్రేషన్ కోసం తొలిసారి వడోదర మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) బుక్ మైషోను ఉపయోగించింది. దీంతో ప్రధాని సభకు భారీగా స్పందన రావడం గమనార్హం.

## 'నవంబర్ 30 కల్లా నివేదిక సమర్పించాల్సిందే'

**ఆరావళిపై కమిటీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్**
**ఆరు నెలల గడువు కోరిన హైపవర్ కమిటీ**
**నవంబర్ 30లోగా తుది నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశం**
**ఆలస్యం చేస్తే కమిటీని పూర్తిగా పునర్వ్యవస్థీకరిస్తామని హెచ్చరిక**




ఆరావళి పర్వత శ్రేణి పరిధి, నిర్వచనం, పరిరక్షణకు సంబంధించిన తుది నివేదికపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నివేదిక సమర్పించేందుకు మరో ఆరు నెలల గడువు కావాలని హైపవర్ కమిటీ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. నవంబర్ 30లోగా తుది నివేదికను సమర్పించాలని డెడ్‌లైన్ విధించింది. గడువులోగా నివేదిక ఇవ్వడంలో విఫలమైతే మొత్తం కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ ఏర్పాటు చేస్తామని హెచ్చరించింది. ఆరావళి పర్వత శ్రేణి నిర్వచనం, దాని పరిధి, పర్యావరణ పరిరక్షణ, ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు కొన్ని నెలల క్రితం కమిటీని ఏర్పాటు చేసింది. ఆరావళి ప్రాంతాన్ని ఏ విధంగా గుర్తించాలి? ఏ ప్రాంతాలను రక్షణ పరిధిలోకి తీసుకురావాలి? మైనింగ్‌పై ఎలాంటి నియంత్రణలు ఉండాలి? అనే అంశాలపై కమిటీ ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది. తుది నివేదిక సమర్పించేందుకు కమిటీకి గతంలో ఇచ్చిన గడువు ఆగస్టు 31తో ముగిసింది. అయితే ఆ అంశంపై సమగ్రంగా, భవిష్యత్తులో కూడా సమర్థించగలిగే విధంగా నివేదిక సిద్ధం చేయాలంటే మరింత సమయం అవసరమని కమిటీ పేర్కొంది. అందులో భాగంగా మరో ఆరు నెలల గడువు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరింది. అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. అయితే ఆ అభ్యర్థనపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం ఆ వ్యవహారాన్ని విచారించింది. కమిటీ కోరిన ఆరు నెలల గడువును ఇవ్వడానికి నిరాకరించింది. ఆరావళి అంశాన్ని మరింత కాలం వాయిదా వేయడం సరికాదని స్పష్టం చేసింది.

**'రాత్రింబవళ్లు పనిచేయండి'**

కమిటీ అవసరమైతే రాత్రింబవళ్లు పనిచేసి నివేదిక సిద్ధం చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నవంబర్ 30వ తేదీలోగా తుది నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రెండు నెలల సమయంలో నివేదిక ఇవ్వలేకపోతే ప్రస్తుత కమిటీని పూర్తిగా రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ఆరావళి అంశం ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహారాన్ని ఇకపై పెండింగ్‌లో ఉంచలేమన్న సంకేతాన్ని కోర్టు ఇచ్చింది. విచారణ సందర్భంగా కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. ఇప్పటికే ఒక మధ్యంతర నివేదిక సిద్ధమైందని కోర్టుకు తెలిపారు. అయితే దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి, మధ్యంతర నివేదిక కాకుండా తుది నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ఆరావళి ప్రాంతంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను పూర్తిస్థాయిలో తెలుసుకోవాల్సి ఉందని వివరించారు. ముఖ్యంగా ప్రభావిత వర్గాలకు తగినంత సమయం ఇచ్చి వారి అభిప్రాయాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందని, మరింత సమయం అవసరమవుతుందని కోర్టుకు చెప్పారు.

**'గిరిజనుల అభిప్రాయాలు తీసుకోవాలి'**

అయితే రాజస్థాన్, గుజరాత్‌లలోని గిరిజన సమాజాలతో పాటు ఆరావళి ప్రాంతానికి సంబంధించిన అన్ని వర్గాల అభిప్రాయాలను కమిటీ తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. అవసరమైతే అత్యవసర అంశాలపై విడివిడిగా మధ్యంతర నివేదికలను కూడా సమర్పించవచ్చని తెలిపింది. తద్వారా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలపై కోర్టు విడిగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఆరావళి పర్వత శ్రేణి నిర్వచనం, మైనింగ్ నియంత్రణపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. 2025 నవంబర్ 20న అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆరావళి కొండలు, పర్వత శ్రేణికి ఎత్తు ఆధారిత నిర్వచనాన్ని ఆమోదించింది. స్థానిక భూభాగం నుంచి 100 మీటర్ల ఎత్తు ఉన్న భౌగోళిక ఆకృతులను ఆరావళి కొండలుగా పరిగణించాలని నిర్ణయించింది. అలాగే 500 మీటర్ల పరిధిలో ఉన్న రెండు లేదా అంతకంటే ఎక్కువ కొండలను ఆరావళి శ్రేణిగా పరిగణించేలా నిర్వచనం ఇచ్చింది. ఆ నిర్వచనంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కొత్త ప్రమాణాల వల్ల ఆరావళి ప్రాంతంలో పెద్ద భాగం రక్షణ పరిధి నుంచి బయటపడే అవకాశం ఉందని పర్యావరణవేత్తలు, ఇతర వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. దీంతో మైనింగ్ కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉందన్న విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గత డిసెంబర్‌లో ఆ తీర్పును రద్దు చేసింది. పాత కమిటీ సిఫార్సులను అమలులో లేకుండా చేసింది. ఆరావళి పర్యావరణ వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసి, శాస్త్రీయ ఆధారాలతో కొత్త నిర్వచనాన్ని సూచించేందుకు కొత్త కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ నివేదిక సమర్పించిన తర్వాత డిసెంబర్ 2న ఆ కేసును సుప్రీంకోర్టు మరోసారి విచారించనుంది.

# కాంగ్రెస్ హామీలకు 'బాకీ కార్డు'

### ఇంటింటికీ పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



**జగదేవ్‌పూర్, శుభోదయ డైనమిక్** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ జగదేవ్‌పూర్ మండలం పలుగుగడ్డ గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు పిట్టల అంజయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్ర కనకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం హామీలు నెరవేర్చకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, వార్డు సభ్యుడు నర్ర కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు లింగాల కనకయ్య, చెక్కల కృష్ణ, నర్ర కనకయ్య, గువ్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపురం రాఘవపురం ఎక్స్ రోడ్ లో ఘనంగా ముత్యాలమ్మ పండగ



**శుభోదయ డైనమిక్ న్యూస్** డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 7 మోతె మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ రాఘవపురం గ్రామంలో పండుగను ముత్యాలమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి రాఘవపురం ఎక్స్ రోడ్ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్ రాఘవపురం ఉపసర్పంచ్ మండవ గోపయ్య వార్డు మెంబర్లు వార్డు మెంబర్లు రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ శాఖ అధ్యక్షులు కారింగుల లింగమూర్తి గౌడ్. మోతె మండల ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్. యూత్ నాయకులు కోల అక్షయ్ గౌడ్. పోలీస్ సిబ్బంది గ్రామ మహిళలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కనకదుర్గ అమ్మవారి ఆనవాయితీకి అవమానమా?

### మేకపోతు సమర్పణను తూతూ మంత్రంగా ముగించారంటూ భక్తుల ఆవేదన
### సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలని డిమాండ్





**హుజూర్‌నగర్, శుభోదయ డైనమిక్** హుజూర్‌నగర్‌లో శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా పీర్ల కొట్టం బజారులో కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి వద్ద మేకపోతును సమర్పించడం దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ. అయితే ఈసారి ఈ కార్యక్రమం నిర్వహించిన తీరుపై కొందరు భక్తులు, స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంప్రదాయానికి ఎంతో ప్రాధాన్యత ఉన్న కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా, హడావుడిగా ముగించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జాతరలో పని పాట చేసే వారికి ఇచ్చే మేకపోతుగా చిన్న మేకపోతు పిల్లను తీసుకువచ్చి, అమ్మవారి వద్ద కార్యక్రమాన్ని త్వరగా ముగించి వెంటనే తీసుకెళ్లారని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**సంప్రదాయాన్ని కాపాడాల్సిందే**

స్థానిక విశ్వాసాల ప్రకారం ముత్యాలమ్మ తల్లులు తొమ్మిది మంది అక్కాచెల్లెళ్లు కాగా, పోతురాజు వారికి అన్నయ్యగా ఉంటారని చెబుతారు. ఈ విశ్వాసాలకు అనుగుణంగా అనేక ఆచారాలు తరతరాలుగా కొనసాగుతున్నాయి. గతంలో కనకదుర్గ అమ్మవారి వద్ద మేకపోతు సమర్పించే బాధ్యతను పెద్ద గొల్లలు నిర్వహించేవారని స్థానికులు పేర్కొంటున్నారు. కాలక్రమంలో నిర్వహణ బాధ్యతలు మారినా, ఆచారం పేరుతో సంప్రదాయాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదని భక్తులు అంటున్నారు. ఉత్సవాల చారిత్రక, ఆధ్యాత్మిక, సాంప్రదాయ ప్రాధాన్యతను కాపాడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని వారు పేర్కొంటున్నారు.

**వయసు ముత్యాలమ్మ జాతరకు ముందు ప్రత్యేక ఆచారం**

పెద్ద ముత్యాలమ్మ జాతర అనంతరం నిర్వహించే వయసు ముత్యాలమ్మ జాతరకు ముందు కనకదుర్గ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం, సంప్రదాయం ప్రకారం మేకపోతును సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని స్థానికులు చెబుతున్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఇలాంటి ఆచారాలను కేవలం కార్యక్రమం పూర్తిచేయాలనే ధోరణితో కాకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు. ముత్యాలమ్మ కమిటీ ఈ విమర్శలను పరిగణనలోకి తీసుకుని, ఇకపై కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## చట్టసభల సాక్షిగా ప్రజాస్వామ్య ఖూనీ

### కోదాడలో బీఆర్ఎస్ శ్రేణుల మెరుపు రాస్తారోకో



**కోదాడ, శుభోదయం డైనమిక్** కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ గాంధీచౌక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు మెరుపు రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై దాడులు చేయడం దుర్మార్గమని మల్లయ్య యాదవ్ అన్నారు. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనపై ప్రభుత్వం ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## విద్యా రంగానికి సలీం షరీఫ్ సేవలు అమూల్యమైనవి.....

### ఎంఈవో సలీం షరీఫ్‌ను సన్మానించిన గుండెపంగు రమేష్



**కోదాడ శుభోదయ డైనమిక్ వార్త సెప్టెంబర్ 7** కోదాడ ఎంఈవో, స్థానిక బాలుర ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సలీం షరీఫ్ రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కారం అందుకోవడం పట్ల కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండెపంగు రమేష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం బాలుర ఉన్నత పాఠశాలలో సలీం షరీఫ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల అంకితభావానికి, విద్యా సేవలకు దక్కిన అరుదైన గౌరవం ఈ అవార్డు అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సలీం షరీఫ్ ఈ పురస్కారాన్ని స్వీకరించడం కోదాడకే గర్వకారణమన్నారు. ఉపాధ్యాయుడిగా, హెచ్ఎంగా, ఎంఈవోగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచడంలో, పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఆయన కృషి అభినందనీయమన్నారు. బాసర ఐఐఐటీ, స్కాలర్‌షిప్‌లలో విద్యార్థులు సీట్లు సాధించేలా ప్రోత్సహించారని, దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల మౌలిక వసతులు అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ?ఈ కార్యక్రమంలో పాస్టర్ యెషయా, గంధం పాండు, బరపటి కోటేశ్వరరావు, కుడుముల రాంబాబు, అమరబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.....

## రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రి మృతి



**మునగాల, శుభోదయ డైనమిక్** మునగాల మండలం నేలమర్రి గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి జడిగల మంగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మంగయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మంగయ్య ఆకస్మిక మృతి కుటుంబ సభ్యులు, తోటి కార్మికులకు తీరని లోటని వారు అన్నారు. మంగయ్య కుటుంబానికి సీఐటీయూ అండగా ఉంటుందని, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల అమలులో వైఫల్యంపై బీఆర్ఎస్ నిరసన



**మేడ్చల్-మల్కాజిగిరి, శుభోదయ డైనమిక్** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగడాల శిరీష బాబు రావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ నుంచి ఫేజ్-3లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రైవేట్ ఆస్తులను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం, కేపీహెచ్‌బీలో ప్రజా వినియోగ భూముల వేలాన్ని బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకించారు. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు పోలీసుల మార్గదర్శకాలు




**మేడ్చల్-మల్కాజిగిరి, శుభోదయ డైనమిక్** గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఏసీపీ పి. నరేష్ రెడ్డి మాట్లాడుతూ మండపాలు, ఊరేగింపులు, నిమజ్జనానికి ముందస్తు అనుమతులు తప్పనిసరన్నారు. ప్రతి మండపాన్ని జియో-ట్యాగింగ్ చేస్తామని తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డీజేలు, అధిక శబ్ద సౌండ్ సిస్టమ్స్‌పై నిషేధం అమల్లో ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఐ ప్రశాంత్, పోలీసు సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో పొనుగోడు విద్యార్థుల ప్రభంజనం



**గరిడేపల్లి, శుభోదయ డైనమిక్** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పొనుగోడులో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్--14, 17 బాలుర వాలీబాల్‌లో రెండు ప్రథమ బహుమతులు, బాలికల విభాగంలో రెండు ద్వితీయ బహుమతులు సాధించారు. అండర్--17 బాలుర కబడ్డీలో ప్రథమ, బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. పోటీల నిర్వహణకు పాఠశాల క్రీడా ఉపాధ్యాయులు రాంప్రసాద్‌తో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థిక సహకారం అందించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందిస్తున్న రాంప్రసాద్‌ను హెచ్ఎం నర్సకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం అసెంబ్లీ ముట్టడి

### బీజేపీ నాయకులు, కార్యకర్తల అరెస్ట్



**కోదాడ, శుభోదయం డైనమిక్** కళాశాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపు మేరకు హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన కోదాడ బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. కొందరిని హౌస్ అరెస్ట్ చేయగా, మరికొందరు హైదరాబాద్‌కు బయలుదేరుతున్న సమయంలో కోదాడ రంగ థియేటర్ వద్ద పోలీసులు వాహనాలను నిలిపివేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. ఈ కార్యక్రమంలో వొరగంటి పురుషోత్తం, గంగిరెడ్డి రాకేష్‌రెడ్డి, జల్లా జనార్ధన్, ఉడత విశ్వనాథ్, కోడుమూరి ప్రవీణ్, కోడుమూరి ఈశ్వర్‌రావు, వొంగల పిచ్చయ్య, కొడ్లే రవి, ఏపూరి గణేష్, యాద కిరణ్ సోమయ్య, ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడవద్దని డిమాండ్ చేశారు. అరెస్టులతో తమ పోరాటాన్ని అడ్డుకోలేరని, విద్యార్థుల హక్కుల కోసం ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా అంగిరేకుల నాగార్జున



**సూర్యాపేట, శుభోదయ డైనమిక్** సూర్యాపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా అంగిరేకుల నాగార్జున ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆయనను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డికి, పార్టీ నాయకత్వానికి, కౌన్సిలర్లకు నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్‌లో బలంగా గొంతుక వినిపిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో లక్ష పోస్ట్ కార్డుల కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు



**శుభోదయ డైనమిక్ న్యూస్, సెప్టెంబర్ 07, సూర్యాపేట** :సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు లక్ష పోస్ట్ కార్డుల కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ లతోపాటు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లు పాల్గొని పోస్ట్ కార్డులను రాసి సూర్యాపేటకు రైల్వే సాధనకై తమ మద్దతును ప్రకటించారు.

## చిత్తడి నేలల సంరక్షణపై సమీక్ష



**సూర్యాపేట, సెప్టెంబర్ 7, శుభోదయ డైనమిక్** జిల్లా చిత్తడి నేలల కమిటీ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గుర్తించిన 302 చిత్తడి నేలల గ్రౌండ్ ట్రూతింగ్, సరిహద్దుల నిర్ధారణను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిత్తడి నేలలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, పులిచింతల రిజర్వాయర్, మూసీ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రాంతాల్లోని చిత్తడి నేలలను కూడా నోటిఫై చేయాలని అధికారులను సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజ్, డీఎఫ్ఓ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌కు ఎమ్మెల్సీ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్సీ తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల రంగు టీ షర్టు, వాటిపై అసభ్యకరంగా రాసి ఉండటం వల్లలో పోలీసులు వారిని అసెంబ్లీలోకి వెళ్లకుండా గేటు వద్ద అటకాయించారని, ఈ క్రమంలో పోలీసులను, స్పీకర్ ను ఎమ్మెల్సీ మధు ధూషణలకు దిగారని, అతడి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వెంటనే స్పీకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎస్‌ఏ చైర్మన్ ఒగ్గు దామోదర్, , మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పార్టీ నాయకులు జెట్టి రమేష్, బైరా సంతోష్, గుర్రాల బాల్ నరసింహారెడ్డి, గాజ శ్రీనివాస్, తిరుపతి, గండికోట సురేష్, జెల్ల ప్రభాకర్,, మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,ఉప సర్పంచ్ మచ్చ కుమార్ , వార్డు సభ్యులు ఎలిగే సతీష్, బొనగం రమేష్, కుంట శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, బోనగిరి శ్రీనివాస్, శ్రీహరి, కుసుంబ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. జాతీయ రహదారిపై రాస్తారోకో

**ములుగు :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించాలని, ఏజెన్సీ డీఎల్సీ ద్వారా ఏజెన్సీ సర్టిఫికెట్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏటూరునాగారం ఐటీడిఏ పీవో కి అందజేశారు.1976 నుండి 50 ఏళ్లుగా రాజ్యాంగ సవరణ లేకుండా ఎస్టీ జాబితాలోకి వచ్చి లంబాడీలు రిజర్వేషన్లు పొందుతున్నారని, వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఇందుకోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలను సిద్దిపేట, సిరిసిల్ల, మహబూబ్ నగర్ తదితర జిల్లాలకు తరలిస్తున్నారని, స్థానిక ఏజెన్సీ మండలాలకు చుక్క నీరు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఐటీడీఏ ద్వారానే పరిపాలన కొనసాగించాలని, లేనియెడల లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గిరిజనులు, తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై దుర్భాషలు ప్రజాస్వామ్యంపై దాడి:

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు

**కరీంనగర్** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తీవ్రంగా ఖండించారు. దళితుడైన స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని అన్నారు. స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధించడం అవమానకరమని పేర్కొన్న ఆయన, తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని శాసనమండలి చైర్మన్‌ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తాతా మధు చట్టసభలకు పోటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రాజేందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవులను అవమానించడం వ్యక్తిగత దూషణ మాత్రమే కాకుండా రాజ్యాంగం, దళిత సమాజం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు.

## ఆళ్లగడ్డ లో గణేష్ ఉత్సవాలు అందరూ సహకరించాలి.. సి. ఐ

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని మతాల పెద్దలు, ప్రజలు సహకరించాలని ఆళ్లగడ్డ టౌన్ సీఐ నాగరాజరావు కోరారు. సోమవారం సాయంత్రం టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సింగిల్ విండోలో ప్రత్యేక పోర్టల్ ద్వారా అనుమతి పొందాలన్నారు. గణేష్ మంటపాల దగ్గర అశ్లీల నృత్యాలు, డీజే లు నిషిద్ధమన్నారు. గణేష్ ఉత్సవాలలో ఈవ్ టీజింగ్ లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నాగరాజు రావ్ హెచ్చరించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలని గణేష్ ఉత్సవ కమిటీలకు సూచించారు. నిమజ్జన కార్యక్రమం సాయంత్రం లోగా పూర్తయ్యేలా చూసుకోవాలని సీఐ నాగరాజరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది విజయభాస్కర్ రెడ్డి, ముస్లిం మత పెద్ద అమీర్ భాష, ఎస్.ఐలు చిన్న పీరయ్య, శ్రీనివాస గౌడ్, పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ రాజ్యాంగపరమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పరుషపదజాలంతో ధూషించడం ఆక్షేపణీ యన్నారు. స్పీకర్ కు భేషరతుగా ఎమ్మెల్సీ మధు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులంటేనే గిట్టని కేసీఆర్, మధు లాంటి వారి అహంకారాన్ని తగ్గించాలంటే శిక్ష తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి దావు సంపత్ రెడ్డి, నుస్తులాపూర్, పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొండలరావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేష్, తమ్మనవేణి రమేశ్, పొన్నాల సంపత్, రెడ్డిగాని రాజు, మంచాల అంజయ్య, సంపత్ రెడ్డి, శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, రజాక్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ దొంగల ఆటకు పోలీసుల చెక్..

**నరసరావుపేట:** నరసరావుపేట పట్టణంలో వరుసగా జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాలకు పోలీసులు చెక్ పెట్టారు. ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన నరసరావుపేట 1వ పట్టణ పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 22 దొంగిలించబడిన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి

## ఎస్ఐఆర్ ఓటర్లకు నోటీసులు ఇచ్చి పకడ్బందీగా విచారణ




**సూర్యాపేట, సెప్టెంబర్ 7, శుభోదయ డైనమి** ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. నిర్ణీత గడువులోగా నోటీసుల పంపిణీ, విచారణ పూర్తి చేయాలని సూచించారు.సూర్యాపేట కలెక్టరేట్ నుంచి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిని వివరించారు. అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షిస్తూ విచారణను నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల మెరుపు రాస్తారోకో

**సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నఅప్రజాస్వామిక, నిరంకుశ పోకడలపై,ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక 'కౌరవ సభ'గా మార్చిందని ధ్వజమెత్తుతూ, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను, శాసనమండలి సభ్యులను సభకు రాకుండా పోలీసు బలగాలతో అక్రమంగా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి, సీనియర్ నేత తన్నీరు హరీష్ పై పోలీసులు ప్రదర్శించిన దురుసు ప్రవర్తన, దాష్టీకాన్ని ఖండించారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా, మహిళల పట్ల పాటించాల్సిన నైతిక విలువలను పక్కనబెట్టి పోలీసులతో భౌతిక దాడులు చేయించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటనిబొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తుపాకీలు, లాఠీలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే తెలంగాణ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. అదేవిదంగా బీఆర్ఎస్ అగ్రనేతలు, మహిళా ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు తెగబడిన పోలీసులపై తక్షణమే శాఖాపరమైన మరియు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ వేదికగా జరిగిన ఈ దారుణ ఘటనకుప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు

## భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పీఏ కళ్యాణ్ అరెస్ట్

**భద్రాచలం** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు ఏపీ కళ్యాణ్ ను పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడు ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి దాదాపు రూ.7 కోట్లు వసూలు చేసి మోసం చేసినట్లు పిర్యాదులు రావడంతో కేసు నమోదయింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఆధారాలు సేకరించి కళ్యాణ్ కుమార్ను అరెస్ట్ చేసారు.

## గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థుల కదం. మహిళల భద్రతపై చైతన్యం

**రాజవొమ్మంగి :** గంజాయి నిర్మూలనకు యువతను భాగస్వాములను చేస్తూ, మహిళల భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతో రాజవొమ్మంగిలో సోమవారం విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం డీఎస్పీ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి హైస్కూల్ నుంచి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. మహిళల భద్రత, గంజాయి నిర్మూలనపై నినాదాలతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. అనంతరం అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించి మహిళా చట్టాలు, శక్తి యాప్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాలకు ఆకర్షితులై విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, గంజాయి నిర్మూలనలో యువత కూడా బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సీఐ మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, శక్తి యాప్ వినియోగంపై వివరించడంతో పాటు గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని సూచించారు. మహిళలు, బాలికలు తమకు అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కూడా విద్యార్థులకు మహిళా భద్రత, చెడు వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నుంచి సెంటర్‌లో నిర్వహించిన మానవహారం వరకు గంజాయి నిర్మూలన, మహిళల భద్రతపై స్పష్టమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమంపై విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టులో ఊరట..

### పోలీసులకు కీలక ఆదేశాలు

**హైదరాబాద్:** అసెంబ్లీకి వెళ్లే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దని తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసుల చర్యలను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.అసెంబ్లీ నిబంధనలను ఉల్లంఘించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉంటుందని హైకోర్టు పేర్కొంది. శాసనసభ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.అసెంబ్లీకి వెళ్తున్న మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడిన పోలీసులను గుర్తించాలని హైకోర్టు ఆదేశించింది. దాడికి పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది.ఈ వ్యవహారంపై హోంశాఖ జీపీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..

### జాతీయ రహదారిపై రాస్తారోకో

**ములుగు :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర

## కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి: బీఆర్ఎస్




**నడిగూడెం, శుభోదయ డైనమిక్ వార్త** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఏడు రోజుల నిరసనల్లో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.కాంగ్రెస్ ఎన్నికల హామీలు, ఆరు గ్యారంటీలు, వివిధ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మండల సమన్వయ సమితి సభ్యుడు అనంతుల ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. వెయ్యి రోజులు గడిచినా ప్రజలు హామీల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం పోరాటం.. అక్రమ అరెస్టులు



**నడిగూడెం, శుభోదయ డైనమిక్ వార్త** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ చేపట్టిన చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి వెళ్తున్న నడిగూడెం మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.జీవో 97తో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు.అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి కేశగాణి పాపయ్య, ఉపాధ్యక్షులు ముప్పా నరసింహారావు, బీరవెల్లి గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మూడు గంటల్లో రెండు సాధారణ ప్రసవాలు




**నేరేడుచర్లశుభోదయ డైనమిక్** నేరేడుచర్ల పీహెచ్‌సీలో మూడు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలు విజయవంతంగా నిర్వహించారు. తల్లులు, శిశువులు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.వైద్యాధికారి డా. పున్న నాగిని ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్లు విజయలక్ష్మి, ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు సీత, మార్తమ్మ, జ్యోతి తదితరులు సమన్వయంతో సేవలందించారు. 24 గంటల ప్రసూతి సేవలు అందిస్తున్న పీహెచ్‌సీ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

## ఫీజుల బకాయి--బీజేపీ లడాయి

### బీజేపీ హుజూర్‌నగర్ నాయకుల అరెస్టులను ఖండించిన కొండ హరీష్ గౌడ్



**శుభోదయ డైనమిక్,శుభోధయ డైనమిక్** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు పిలుపుతో హైదరాబాద్‌లో చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న హుజూర్‌నగర్ బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ అరెస్టులను బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఖండించారు. ఫీజు బకాయిలతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అరెస్టైన వారిలో గుండా గోపి, రాళ్లబండి రామారావు, కంటు నాగరాజు, మేళ్లచెరువు లక్ష్మణ్, పైడిమర్రి విజయ్, చుక్క హరీష్, కొప్పెర సాయిరాం తదితరులు ఉన్నారు.

## హామీలు అమలు చేయాలి: బీఆర్ఎస్ సమరబేరి



**నేరేడుచర్ల, సెప్టెంబర్ 7, శుభోదయ డైనమిక్** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా, మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల ఎంపీడీవోకు వినతిపత్రాలు అందజేశారు.బీఆర్ఎస్ సమరబేరి కార్యక్రమంలో భాగంగా రైతులు, నిరుద్యోగులు, మహిళలు తమ సమస్యలపై వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. హామీలన్నీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, యల్లబోయిన లింగయ్య యాదవ్, నాగండ్ల శ్రీధర్, యశోద రాములు, చిత్తలూరి సైదులు, వస్కుల సుదర్శన్, ఎండీ షాహిన్ హుస్సేన్, గుర్రం మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA